# అభివృద్ధిని చూసి ఆదరించండి

- గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత
- ప్రతి గ్రామానికి మహిళా భవనాలు నిర్మిస్తా
- సౌభాగ్యలక్ష్మి కింద ప్రతి మహిళకు నెలకు రూ.3 వేలు
- గ్యాస్ సిలిండర్ కేవలం రూ.400కే అందజేస్తాం
- అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ నంబర్‌వన్
- బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- బచ్చన్నపేట మండలంలో పల్లా ఇంటింటి ప్రచారం
- పల్లా ప్రచారానికి బ్రహ్మరథం పట్టిన పల్లెలు

బచ్చన్నపేట, అక్టోబర్ 29 : సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమం పథకాలను చూసి మరోసారి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని, బీఆర్ఎస్‌ను ఆదరించాలని బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఇటికాలిపల్లి, రామచంద్రాపూర్, కొన్నె, దబ్బగుంటపల్లి, లింగంపల్లి, మన్‌సాన్‌పల్లి, సాల్వాపూర్ గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లాకు ప్రతి పల్లెలో ప్రజలు ఘనస్వాగతం పలికి నుదుట తిలకం దిద్ది మేమున్నామని భరోసా ఇచ్చారు. ఇటికాలపల్లిలో వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. గ్రామంలోని దుర్గమ్మ ఆలయంలో ఆయన పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ అరవై ఏండ్లకు పైగా తెలంగాణను పాలించిన ఆంధ్రోళ్లు మన ప్రాంతానికి చేసిందేమీలేదన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సీఎం కేసీఆర్ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా స్వరాష్ట్రం సాధించారన్నారు. అప్పటి నుంచి తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దే పనిలో కేసీఆర్ ఉన్నారని తెలిపారు. దశలవారీగా అభివృద్ధి పనులు చేసుకుంటూ ఆర్థికంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నారన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తాము స్వయంగా గుర్తించామన్నారు. జనగామ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అర్హులందరికీ పింఛన్లు ఇప్పిస్తామని, భూమి ఉన్న వాళ్లకు రైతుబీమా, భూమి లేని వాళ్లకు కేసీఆర్ బీమా వర్తింపజేస్తామని చెప్పారు. ఆసరా పింఛన్లు పెంచుతామని, సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ.3 వేలు అందించేందుకు సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోను రూపొందించారని తెలిపారు. ప్రతి గ్రామంలో మహిళా సంఘాలకు సొంత భవనాలు నిర్మించే విధంగా కృషి చేస్తామన్నారు. పంట నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆపాలని కాంగ్రెస్, బీజేపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని చెప్పారు. సీఎం కేసీఆర్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా జనగామ ప్రజలకు సేవలు చేస్తానని, ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం మసీదుల్లో ప్రార్థనలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇటికాలపల్లి, కొన్నె గ్రామాల్లో వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎన్నికల ప్రచారంలో ఆయా గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రజితావెంకట్‌రెడ్డి, దూడల కనకయ్య, సుంకె లక్ష్మి, చంద్రమౌళి, ఇంద్రారెడ్డి, నాగరాజు, వేముల వెంకట్, లక్ష్మణ్ గౌడ్, వేముల విద్యాసాగర్, ఆంజనేయులు, సిద్ధారెడ్డి, శివకుమార్, మల్లేశం, లతాశ్రీతిరుపతిగౌడ్, మద్దికుంట రాధ, భాస్కర్, రమేశ్, తార శ్రీధర్, జనార్దన్, పరమేశ్వర్‌రెడ్డి, కీసర లక్ష్మి, బాగులు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మాజీ ఆప్కో చైర్మన్ మండల శ్రీరాములు, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతికృష్ణంరాజు, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోడిగం చంద్రారెడ్డి, నాయకులు ఉపేందర్‌రెడ్డి, షబ్బీర్, జావీద్, బాల్‌రెడ్డి, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి, రాములు, అశోక్, కిష్టయ్య, ఆంజనేయులు, కొండి వెంకట్‌రెడ్డి, చంద్రమౌళి, ఆజీం, బాలరాజు, మధుప్రసాద్, సిద్ధిరాములు, నర్సమ్మ, నర్సింహులు, పడిగెల కరుణాకర్‌రెడ్డి, గీస ప్రకాశ్, ముశిని రాజుగౌడ్, స్వామి, రవీందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.



ఇటికాలపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

**అడుగుడుగునా నీరాజనాలు..**

జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎన్నికల ప్రచారానికి అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. గ్రామాల పొలిమేర్లలోనే ఆయనకు డప్పుచప్పుళ్లు, ఒగ్గుడోలు విన్యాసాలు, కోలాటం, బతుకమ్మ, బోనాలతో పల్లాకు స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి నుదుట తిలకం దిద్దారు. ఆయన ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తుండగా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఏ ఊరుకెళ్లినా గులాబీ జెండాకే మా ఓటు అని ఓటర్లు హామీ ఇస్తున్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పల్లా రాజేశ్వర్‌రెడ్డి చెప్పడంతో ప్రజలు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. పేదలకు సాయం చేసేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తానని చెప్పడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఐదేండ్లు సేవ చేసే భాగ్యం కలిగించాలని ఓటర్లను పల్లా వేడుకున్నారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. గ్రామీణ దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు.

**బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు..**

నర్మెట, అక్టోబర్ 29 : మండలంలోని వివిధ పార్టీల నుంచి సుమారు 30 మందికిపైగా సర్పంచ్ ముప్పిడి లక్ష్మీప్రతాప్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మేడబోయిన రాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు చూసి వివిధ పార్టీ నుంచి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో బీజేపీ మండల ప్రధాన క్యాదర్శి తోకల శేఖర్, కార్యకర్తలు మార్క కృష్ణ, బొడ్డు ప్రేమ్‌కుమార్, రాజబోయిన రాజ్‌కుమార్, అనిల్, రాకేశ్, శ్రావణ్, సాయికుమార్, శేఖర్, రమేశ్, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొన్నబోయిన రాజ్‌కుమార్, నర్మెట సోషల్ మీడియా అధ్యక్షుడు నక్క సుధాకర్, నర్మెట మండల ఉపాధ్యక్షుడు మార్క రమేశ్, పిట్టల స్వామి, రాజబోయిన శ్రీధర్, బోయిని భాస్కర్, పిట్టల కార్తీక్, గౌరబోయిన కరుణాకర్, శ్రీకాంత్, రాజు, శ్రీను తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పెద్ది రాజిరెడ్డి, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, నర్మెట సర్పంచ్ కమలాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బుడ్డ స్నేహలతా భాస్కర్, నాయకులు గోగు గట్టయ్య, ముడికె గట్టుమల్లయ్య, గోగు నాగరాజు, మార్క గణేశ్ తదితరులు పాల్గొన్నారు.



పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకులు

## మృతుల కుటుంబాలకు పరామర్శ

చేర్యాల, అక్టోబర్ 29 : మండలంలోని శభాష్‌గూడెం గ్రామానికి చెందిన గంగి జంపయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీపీ కరుణాకర్, సర్పంచ్ స్వప్నాకిరణ్, బీఆర్ఎస్ నాయకులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుడి కుటుంబానికి జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి పంపించిన రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. చేర్యాల మున్సిపాలిటీలోని 4వ వార్డుకు చెందిన నీలం రఘు మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి పరామర్శించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి పంపించిన రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. మరోవైపు మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి మృతుడికి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

## వాహనాల తనిఖీ

చేర్యాల, అక్టోబర్ 29 : పట్టణంలోని జాతీయ రహదారిపై ఆదివారం వేకువజామున కేంద్ర భద్రత బలగాలు విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టాయి. సీఐ సత్యనారాయణరెడ్డి, ఎస్సై భాస్కర్‌రెడ్డితో కలిసి కేంద్ర భద్రత బలగాలు జాతీయ రహదారిపై ప్రయాణించే ప్రతి వాహనాన్ని నిలిపివేసి క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. డబ్బు, మద్యం వాహనాల్లో తరలించే అవకాశం ఉండడంతో తనిఖీ చేపట్టినట్లు సీఐ తెలిపారు.

## కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

చేర్యాల, అక్టోబర్ 29 : జనగామ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగురవేసేందుకు టీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన సంఘం నాయకుడు సందెబోయిని వెంకటేశ్ ఆధ్వర్యంలో పలువురు యువకులు ఆదివారం జనగామలో పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా అమ్మవారి ప్రసాదాలను పల్లాకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.



బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి దుర్గామాత ప్రసాదం అందజేస్తున్న వెంకటేశ్ తదితరులు

## మూడోసారి కేసీఆర్ సీఎం కావాలని 'ముడుపు'



కొండపోచమ్మ ఆలయంలో ముడుపు కడుతున్న కొమురవెల్లి మండల నాయకులు

కొమురవెల్లి, అక్టోబర్ 29 : సీఎం కేసీఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కావాలని, బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి లక్ష ఓట్ల మెజార్టీతో గెలవాలని అఖిల భారత యాదవ సంఘం సభ్యులు కొండపోచమ్మ అమ్మవారికి మొక్కుకున్నారు. ఆదివారం జగదేవ్‌పూర్ మండలం తిగుల్‌నర్సపూర్ గ్రామంలోని కొండపోచమ్మ అమ్మవారికి అఖిల భారత యాదవ సంఘం సభ్యులు కొమురవెల్లి మండలాధ్యక్షుడు ఎక్కలదేవి కనకరాజు ఆధ్వర్యంలో ముడుపు కట్టారు. అంతకుముందు ఆలయంలో వారు ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 100కు పైగా సీట్లు సాధించాలని మొక్కుకున్నారు. వారి వెంట కొమురవెల్లి ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, వడ్డెర సంఘం నాయకుడు లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## 'మల్లన్న'ను దర్శించుకున్న భక్తులు

చేర్యాల, అక్టోబర్ 29 : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. కొమురవెల్లి క్షేత్రానికి 10 వేల మంది భక్తులు వచ్చినట్లు ఆలయ ఈవో అలూరి బాలాజీశర్మ తెలిపారు. శనివారం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామివారిని దర్శించుకోవడంతోపాటు అభిషేకాలు, పట్నాలు, అర్చనలు, ప్రత్యేక పూ జలు, ఒడిబియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కొండపై ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో మల్లన్న ఆలయ ఏఈవో వైరాగ్యం అం జయ్య, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, సూపరింటెండెంట్ నీల శేఖర్, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

**'మల్లన్న'ను దర్శించుకున్న ఎస్పీ..**

కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామిని ఆదివారం నాగర్‌కర్నూల్ ఎస్పీ మనోహర్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి వచ్చిన ఎస్పీకి ఆలయ వర్గాలు స్వాగతం పలికాయి. అనంతరం ఆలయంలో ఎస్పీ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీకి స్వామి వారి ప్రసాదాలు, జ్ఞాపిక అందజేశారు.



ఆలయం వద్ద భక్తుల రద్దీ